:: "శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల పదసాహిత్యం – 05.05.2022 ::

:: గానం : శ్రీ జి. నాగేశ్వర నాయుడు బృందం ::

**01.** పల్లవి : అప్పుడుండే కొండలోన ఇప్పపూలు ఏరబోతే ।
ఇప్పపూలు కప్పలాయెరా - ఓ వేంకటేశ ।
అప్పులు గల వాని వలెనే - ఓ వేంకటేశ ॥ ॥ అప్పుడుండే ॥

**02.** చరణం : ఆకాశాన పొయ్యే కాకి మూక జూచి కేక వేశే ।
మూక మూడు విధము లాయెరా - ఓ వేంకటేశ ।
దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ ॥

**03.** చరణం : అహోబిలయ్య గుంటలోన వొల్వలు ఉదక పోతే ।
వొల్వలెల్ల మల్లె లాయెరా - ఓ వేంకటేశ ।
దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ ॥

**04.** చరణం : అహోబిలాన చెట్టు బుట్టే భూమి యెల్ల తీగపారే ।
కంచిలోన కాయ కాచెరా - ఓ వేంకటేశ ।
శ్రీరంగాన పండు పండెరా - ఓ వేంకటేశ ॥

**06.** చరణం : పుట్ట మీద చెట్టు బుట్టే భూమియెల్ల తీగపారే ।
పర్వతాన పండు పండెరా - ఓ వేంకటేశ ।
అందవచ్చు కోయరాదురా - ఓ వేంకటేశ ॥

**07.** చరణం : గుంట యెండి పండు పండే పండుకోశి కుప్పవేశే ।
కుప్పకాలి అప్పు తీరెరా - ఓ వేంకటేశ ।
దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ ॥

**08.** చరణం : సందెకాడ తలవ్రాలు సంధి దీర వేంకటరాయా ।
తెల్లవార నాయ నీడరా - ఓ వేంకటేశ ।
దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ ॥

**09.** చరణం : ముత్యాల పందిటిలోన ముగ్గురు వేంచేసి రాగ ।
ముక్కోటి దేవుని జూచెరా - ఓ వేంకటేశ ।
దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ ॥

**10.** చరణం : ఏటిలోన వలవేసే తాటిమాను నీడలాయె ।
దూరపోతె చోటు లేదురా - ఓ వేంకటేశ ।
దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ ॥

**10.** చరణం : ముందు కూతు రాలు ఆమె ముందు ఆలు కూతురాయె ।
పొందుగ పెండ్లాము తానాయె - ఓ వేంకటేశ ।
దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ ॥

**11.** చరణం : ఆకులేని అడవిలోన మూడుతోకల పెద్దపులిని ।
మేక యొకటి యెత్తి మింగెరా - ఓ వేంకటేశ ।
దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ ॥

**12.** చరణం : పున్నమ వెన్నెలలోన వన్నెలాడితోను గూడి ।
కిన్నెర మీటుచు పొయ్యేవు - ఓ వేంకటేశ ।
దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ ॥

**13.** చరణం : అర్ధరాత్రి వేళలోన రుద్రవీణ నెత్తుకొని ।
నిద్రించిన నిన్ను పొగడగ - ఓ వేంకటేశ ।
దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ ॥ ॥ అప్పుడుండే ॥

- - -